# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 184 | వరంగల్ | శుక్రవారం, 10 ఏప్రిల్ 2026 | పేజీలు : 02


## నేడు RCB vs RR

**హైదరాబాద్, పాలకుర్తి వాణి :** ఐపీఎల్ 2026లో భాగంగా శుక్రవారం గువాహటిలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (RCB), రాజస్థాన్ రాయల్స్ (RR) మధ్య రాత్రి 7.30 గంటలకు మ్యాచ్ జరగనుంది. ఈ సీజన్‌లో ఇరు జట్లు అద్భుత ఫామ్‌లో ఉన్నాయి, ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోలేదు. RR 3 విజయాలతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉండగా, RCB 2 విజయాలతో మూడో స్థానంలో నిలిచింది. ఇప్పటివరకు జరిగిన 31 మ్యాచ్‌లలో RCB 17 సార్లు, RR 14 సార్లు గెలుపొందాయి.




## సైబర్ మోసగాళ్ల వలలో ఎమ్మెల్యే

**'వికసిత్ భారత్' పేరుతో లక్ష కాజేసిన కేటుగాడు**

**జనగామ, పాలకుర్తి వాణి :**

జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సైబర్ మోసగాళ్ల చేతిలో మోసపోయిన ఘటన వెలుగులోకి వచ్చింది. "వికసిత్ భారత్" పథకం పేరుతో నమ్మబలికిన ఓ నిందితుడు అర్హుల జాబితా పంపిస్తే ఒక్కొక్కరికి రూ.10 లక్షల రుణాలు అందిస్తామని చెప్పి ఎమ్మెల్యేను మోసం చేశాడు. ఈ క్రమంలో ప్రాసెసింగ్ ఫీజు పేరుతో ఒక్కొక్కరికి రూ.2,500 చొప్పున మొత్తం రూ.1 లక్షను ఫోన్ పే ద్వారా పంపించాలని కోరాడు. నమ్మిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సూచించిన విధంగా డబ్బులు పంపించారు. అయితే కొంతసేపటి తరువాత మళ్లీ డబ్బులు పంపాలని నిందితుడు అడగడంతో అనుమానం వచ్చిన ఎమ్మెల్యే మోసం జరిగినట్లు గుర్తించారు. తక్షణమే జూబ్లీహిల్స్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.





## ఆరోగ్యమే ప్రధానం : జిల్లా కలెక్టర్

**పాలకుర్తి వాణి, జనగామ :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగం గా... జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 6 నుండి 12 వ తేదీ వరకు జరుగుతున్న ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా... గురువారం జనగాం సబ్ జైలు లో క్షయ, HIV, Hepatitis, కంటి, ఎక్సరె పరీక్షలను, జనరల్ మెడిసిన్, చర్మ సంబంధ సమస్యలపై 23 మంది ఖైదీలకు పరీక్షలు నిర్వహించారు. ఖైదీల కోసం నిర్వహించిన హెల్త్ క్యాంప్‌ను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్వయంగా పర్యవేక్షించి, వారికి నాణ్యమైన వైద్య సేవలు, అవసరమైన పరీక్షలు మరియు ఔషధాలు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత మెడికల్ అధికారులకు సూచించారు.


# WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745







# ఎయిడ్స్‌పై అవగాహనతోనే నివారణ సాధ్యం

## జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా




**జనగామ, పాలకుర్తి వాణి:** 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య వారోత్సవాల కింద నాలుగో రోజు ఎయిడ్స్ పై అవగాహన, నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం రెడ్ రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్ హాజరై ఈ రెడ్ రన్ వాకథాన్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు, డా. అశోక్, ప్రోగ్రామ్ అధికారి (ఎన్టీఈపీ), డా. కమల్ హసన్, డా. శ్రీతేజ, ఏఆర్టీ సెంటర్ వైద్యాధికారులు, ఇతర సంబంధిత వైద్యాధికారులు, ఏఎన్ఎంలు, ఆశాలు, వైద్య విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులు, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఎన్జీఓలు, ట్రాన్స్జెండర్లు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి కుటుంబానికి అంగన్వాడీ సేవలు చేరవేయడమే ప్రభుత్వ లక్ష్యం

**జనగామ, పాలకుర్తి వాణి :** ప్రతి కుటుంబానికి అంగన్వాడీ సేవలను చేరవేయడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. గురువారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్ తో కలిసి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు. అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేశారు. డీడబ్ల్యూఓ కోదండరాములు, సీడీపీఓలు, ఐసీడీఎస్ సూపర్వైజర్ లు, మిషన్ శక్తి కోఆర్డినేటర్ శారద, అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ఎన్సీడీ ఆరోగ్య శిబిరం

**పాలకుర్తి, పాలకుర్తి వాణి:** గ్రామ పంచాయతీ ఆవరణలో ఎన్సీడీ క్యాంప్ విజయవంతంగా నిర్వహించినట్లు సర్పంచ్ కమ్మగాని విజయ నాగన్న గౌడ్ తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని, గ్రామ పంచాయతీ ఆవరణలో ఎన్సీడీ (నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్) ఆరోగ్య శిబిరం చేపట్టామన్నారు. రక్తపోటు, షుగర్, గుండె సంబంధిత వ్యాధులు వంటి నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్‌పై పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు సూచనలు అందించారు. ఆరోగ్యంపై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేకంగా కౌన్సెలింగ్ కూడా నిర్వహించారు. ఉప సర్పంచ్ గాదెపాక కిరణ్, పంచాయతీ కార్యదర్శి రూబీన, డాక్టర్ స్వప్న, పి హెచ్ ఎన్ లిల్లీ దేబోరా, హెచ్ ఎస్ ఇందిరాని, మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి రుబీనా సుల్తాన్ వార్డు సభ్యులు కామరపు సునీల్, కమ్మగాని సుధాకర్, నెమరుగోమ్ముల శ్రీనివాసరావు, కమ్మగాని శ్రీకాంత్ గౌడ్, కత్తి దస్తగిరి, గ్రామపంచాయతీ సిబ్బంది, ఏ ఎన్ ఎం స్రవంతి, స్వాతి, ఆశా వర్కర్లు, ఆరోగ్య శాఖ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.







# రోడ్డు భద్రతపై ప్రత్యేక కార్యక్రమాలు

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**హనుమకొండ, పాలకుర్తి వాణి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం భాగంగా రాష్ట్ర ముఖ్య కార్యదర్శి రామకృష్ణ రావు, పోలీస్ డిజిపి శివధర్ రెడ్డి ఏర్పాటు చేసిన వీడియో సమావేశంలో పాల్గొన్న వరంగల్ సీపీ అరైవ్ అలైవ్ కార్యక్రమానికి సంబంధించి రోడ్డు ప్రమాదాల నివారణ కోసం వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీసుల ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలను వివరిస్తూ ఈ నెల ఏప్రిల్ 13 నుండి 18 వరకు వారాంతపు రోడ్డు భద్రత కార్యక్రమాలు నిర్వహించబడుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేశారు. సమావేశంలో డీసీపీలు కవిత, అంకిత్ కుమార్, అదనపు డీసీపీ ప్రభాకర్ రావు, ఏసీపీలు సత్యనారాయణ, జాన్ నర్సింహులు, ఇన్స్పెక్టర్లు సీతారెడ్డి, సుజాత, శ్రీనివాస్, రమేష్ లు పాల్గొన్నారు.



## గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

**దేవరుప్పల, పాలకుర్తి వాణి :** జనగామ జిల్లా దేవరుప్పుల మండలం పొట్టిగుట్ట తండాలో గుడుంబా తయారీ జరుగుతుందన్న సమాచారంతో పోలీసులు దాడులు నిర్వహించారు. ఇంటి ఆవరణలో గుడుంబా బట్టితో పాటు సుమారు 200 లీటర్ల బెల్లం పానకం లభ్యమై వాటిని పోలీసులు ధ్వంసం చేశారు. అదేవిధంగా మూడు లీటర్ల గుడుంబాని స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఎస్సై సృజన్ కుమార్ హెచ్చరిస్తూ ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అందుకు ప్రజలు సహకరించాలని తెలిపారు. ఈ ఆపరేషన్లో పోలీస్ సిబ్బంది గౌస్ పాషా, సత్యనారాయణ పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ప్రారంభం

**పాలకుర్తి వాణి, జనగామ :** జనగామ నియోజకవర్గంలోని తరిగొప్పుల మండలంలోని అక్కరాజుపల్లి, సోలిపురం, అంకుషాపురం గ్రామాలతో పాటు నర్మెట మండలంలోని మచ్చు పహాడ్, వెల్దండా గ్రామాల్లో ఐకేపీ కేంద్రాలను జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి చేర్యాల మార్కెట్ కమిటీ చైర్పర్సన్ నల్ల నాగుల శ్వేతా వెంకన్న తో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, రైతులు మొక్కజొన్న పంటను అడ్డిపావు సేరు, మధ్య దళారులకు తక్కువ ధరలకు అమ్మకం చేయవద్దని సూచించారు. చేర్యాల మార్కెట్ కు వెళ్లి అమ్ముకోవాలని, లేకపోతే స్థానికంగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యే వరకు ఓపికగా వేచి ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సన్న ఒడ్లకు సంబంధించి రూ.500 మద్దతు వస్తుందని, రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, చేర్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, పలు గ్రామాల సర్పంచ్లు, వార్డు మెంబర్లు, కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.


Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341